క్లుప్తంగా

విద్యార్థులకు చిత్రలేఖనంపై శిక్షణ


ఏలేశ్వరం గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలకు హాజరైన విద్యార్థులు

ఏలేశ్వరం: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం విద్యార్థులకు చిత్ర లేఖనంపై శిక్షణ ఇచ్చారు. లైబ్రేరియన్ కవికొం డల సత్యనారాయణ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపా ధ్యాయుడు ఎం.రాము విద్యార్థులకు చిత్రలేఖ నంలో మెళకువలు నేర్పారు. విద్యార్థులకు కాగి తాలతో బొమ్మలు తయారుచేయడంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి శిబిరాల్లో భాగంగా విద్యా ర్థులకు వివిధ కళలు, చిత్రలేఖనం, కథలు రాయడం, చదవడం, స్పోకెన్ ఇంగ్లిషు, మ్యాథ్స్, యోగా తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పించిన వేసవి శిక్షణ శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన


వీరవరంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీఓ నాగమణి

కిర్లంపూడి: ఉపాధి హామీ కూలీలకు ఏప్రిల్ నెల నుంచి రోజు కూలి రూ.230 నుంచి రూ.250 వరకూ ప్రభుత్వం చెల్లిస్తోందని ఏపీఓ కె.నాగమణి తెలిపారు. మండలం లోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆమె పరిశీలిం చారు. కూలీల మస్తర్లు, రికార్డులు తనిఖీ చేశారు. నిబంధనలు ప్రకారం పనులు చేస్తు న్నారా ? లేదా ? ఏమైనా లోపాలు ఉన్నాయా ? అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనం తరం ఉపాధి హామీ సిబ్బందికి పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలోని 15 పంచాయతీల్లో 2,315 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తు న్నారన్నారు. లక్ష్యాన్ని అధిగమించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్‌లు కృషి చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు సతీష్, మారిశెట్టి రమణ తదిత రులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ


ప్రత్తిపాడులో పేద విద్యార్థులకు పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

ప్రత్తిపాడు: నిరుపేద విద్యార్థులకు 'సదా మీ సేవలో' (ఎస్ఎంఎస్) సంస్థ తరఫున అంది స్తున్న సేవలు కొనసాగిస్తామని సంస్థ వ్యవ స్థాపకుడు, శ్రీషిర్డిసాయి జ్యూయలరీస్ అధి నేత పడాల శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రత్తిపాడు బజారు వీధి రామాలయం వద్ద శనివారం ఎస్ఎంఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు జాజిమొగ్గల జగదీశ్వరి, శిరసాల మణికంఠ జ్యోతి, వైఆర్‌జీ చైల్డ్ కేర్ ఫెసిలిటేటర్ జి.లక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడికి సత్కారం


సుబ్బరాయులును సత్కరిస్తున్న అన్నవరం ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు గాంధీ, సభ్యులు

అన్నవరం: రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షు డిగా ఎన్నికైన తుని పట్టణానికి చెందిన కుసుమంచి సుబ్బరాయులును స్థానిక ఆర్య వైశ్య సత్రం సభ్యులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్రం అధ్య క్షుడు పేరూరి గాంధీ మాట్లాడుతూ సుబ్బ రాయలు కార్యదీక్షా పరుడని కొనియాడారు. ఆయన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరఫున మరన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించి సం ఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ఆర్యవైశ్య సత్రం సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితు డిగా సుబ్బరాయులును ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్రం కోశాధికారి తల్లం సత్యారావు, జాయింట్ సెక్రటరీ దాసరి జగ్గరాజు, ఇతర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

స్వగృహమస్తు!

తుని పట్టణంలో లబ్ధిదారుల వివరాలు	
మంజూరైన ఇళ్ల స్థలాలు	4715
మంజూరైన గృహాలు	4515
పనులు చేపట్టినవి	1680
పూర్తి చేసినవి	60
శ్లాబు దశలో ఉన్నవి	359
వివిధ దశల్లో ఉన్నవి	2616

- జగనన్న కాలనీల్లో జోరుగా ఇళ్ల నిర్మాణాలు
- ఒకే చోట 4715 మందికి స్థలాలు
- పేదల సొంతింటి కల సాకారం
- ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు


తుని జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లు

తుని: ఎన్నో ఏళ్ల సొంతింటి కల సాకారం కావ డంతో పేదల ఆనందానికి అవధుల్లేవు. పూరిగు డెసెలు, అద్దె ఇళ్లలో ఉంటున్న అక్కచెల్లెమ్మలు ప్రస్తుతం సొంతింటి వారయ్యారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పట్టణంలోని ఉప్పరగూడెంలో 1154 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారు. అందులో ఇళ్ల నిర్మాణాలు చేసి నివాసం ఉంటున్నారు. ఆ తర్వాత వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కరికీ ఇళ్ల స్థలం ఇచ్చిన దాఖలాలు లేవు. 2019లో వైఎస్సార్ సీపీ అధికా రంలోకి వచ్చిన తర్వాత అందరికీ గృహ వసతి కల్పించాలని జగనన్న కాలనీలకు శ్రీకారం చుట్టారు. తుని పట్టణ పరిధిలోని 30 వార్డులకు చెందిన పేదల నుంచి వలంటీర్ల ద్వారా దరఖా స్తులు తీసుకుని సచివాలయం ద్వారా అర్హులను ఎంపిక చేశారు. అన్ని కోణాల్లోనూ పరిశీలన చేసిన తర్వాత తుని మండలం రాజుపేట సమీ పంలో స్థలసేకరణ చేసి 4715 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. ఇందులో 4515 మందికి ప్రభుత్వం గృహాలను మంజూరు చేసింది. గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇంటి నిర్మాణానికి అవసర మైన ఇనుము, సిమెంట్, ఇసుక అందించారు. పనులు ఆలస్యంగా మొదలైనా నిర్మాణాలు చక చక జరుగుతున్నాయి. 1680 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టగా ఇప్పటికే 60 మంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేశారు. శ్లాబు దశలో 359, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. పురపాలక, గృహ నిర్మాణశాఖ అధి కారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

మౌలిక వసతుల కల్పన

రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా టౌన్ షిప్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అధికారులకు మౌలిక వసతుల కల్పన విషయంలో వేగం పెంచాలని ఆదేశించారు. దీంతో విద్యుత్, బోర్లు, రోడ్ల నిర్మాణాలు చేప ట్టారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఫలితంగా జగనన్న కాలనీల్లో జోరుగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. తుని నుంచి రౌతులపూడి వెళ్లే రోడ్డు కనెక్టివిటీ ఉండడంతో నిర్మాణ సామగ్రి రవాణాకు సులభతరమైంది. లబ్ధిదా రుల బ్యాంకు ఖాతాల్లో ఎప్పటికప్పుడు బిల్లులను గృహ నిర్మాణ శాఖ జమ చేస్తోంది.

గృహ ప్రవేశం చేశాం



మా సంపాదన పిల్లల చదువులు, ఇంటి అద్దె, కుటుంబ ఖర్చులకే సరిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సొంతిల్లు కట్టుకోవడం మా స్థాయికి మించిన పని. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తారని మా వలం టీర్ చెప్పాడు. నేను దరఖాస్తు చేశాను. కొద్దిరోజుల తరువాత సచివాలయం నుంచి మీకు ఇళ్ల స్థలం మంజూరు చేశారని చెప్పారు. ఆ మాట వినగానే నాలో చెప్పలేని ఆనందం. అనుకున్నట్టే ఇంటి స్థలం మంజూరుతో పాటు ఇం టి నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఇనుము, సిమెంట్, ఇసుక తక్కువ ధరకు ఇచ్చారు. దీంతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశం చేశాం. – ఎంఎస్.వెంకట రమణమ్మ, రైల్‌నగర్, తుని

పేదల జీవితాల్లో వెలుగులు



మాది పేద కుటుంబం. పనికి వెళితేనే పూట గడుస్తుంది. పిల్లల చదువులకు అమ్మఒడి ఇస్తు న్నారు. సగం భారం తగ్గింది. అభివృద్ధి చెందిన తుని పట్టణంలో ఇల్లు కట్టుకోవాలంటే సామాన్యు లకు సాధ్యం కాదు. ఇంటి స్థలానికే రూ.లక్షల్లో వెచ్చించాలి. మలాంటి పేదలను దృష్టిలో పెట్టుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉచితంగా ఇంటి స్థలం ఇచ్చారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఇనుము, ఇసుకను అం దించారు. మేం కడుతున్న ఇంటికి ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహకరి స్తున్నారు. పేదలకు ఇంత కంటే మేలు ఎవరు చేస్తారు. పేదల జీవితాల్లో వెలు గుతు నింపారు. – కర్రి లక్ష్మి, బాలాజీ రోడ్డు,తుని

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


గోకవరంలో దాసాంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

గోకవరం: గ్రామంలో ప్రాచీన దేవాలయమైన దాసాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం శని వారం ఘనంగా జరిగింది. ఈ ఆలయానికి సుమారు వంద సంవత్సరాల చరిత్ర ఉంది. వార్షికో త్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉదయం అర్చకులు ఆరవిల్లి సీతారామాచార్యులు, డాక్టర్ వల్లూరి జగన్నాథశర్మ స్వామివారికి తమల పాకులు, సింధూరంతో ప్రత్యేక పూజలు, అభి షేకాలు నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా గంగాలమ్మ గావు సంబరం


గావు సంబరంలో సువారాట ప్రదర్శిస్తున్న కళాకారులు

ప్రత్తిపాడు: స్థానిక మార్కెట్ వద్ద వేంచేసిన గంగాల మ్మతల్లి ఆలయం వద్ద శనివారం గంగాలమ్మ గావు సంబరం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పల్లెబోయిన వంశస్తులు ప్రతి మూడేళ్ల కోసారి గావు సంబరం నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది. దీనిలో భాగంగా పల్లెబోయిన కుటుంబీకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మండలంలోని ప్రత్తిపాడు, పెద్దిపాలెం, రౌతుపాలెం, రాచపల్లి, శరభవరం, ఏలేశ్వరం మం డలం సి.రాయవరం గ్రామానికి చెందిన యాదవ సంఘాల కళాకారులు ఉదయం నుంచీ సాయం త్రం వరకు సువారాట (తప్పెటగుళ్లు) ప్రదర్శిం చారు. గావు సంబరం తిలకించేందుకు చుట్టుప క్కల గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలివ చ్చారు. రాత్రి ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వ హించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

గోకవరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపల్ కేవీఎస్ సుధాక ర్‌రెడ్డి శనివారం తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు ఉన్నాయ న్నారు. అలాగే విద్యార్థులకు ప్రయోగశాలలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా బోధన చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు అమ్మఒడి వంటి పథకాలు వర్తిస్తా యన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు, ఎంసెట్, నీట్ వంటి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'నాడు-నేడు' పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు


ప్రత్తిపాడులో హెచ్‌ఎంలతో నాడు-నేడు పనులపై సమీక్షిస్తున్న వెంకటేశ్వరరావు

ప్రత్తిపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న రెం డో విడత నాడు-నేడు పనుల్లో అధికారులు అల సత్వం వహిస్తే దండన తప్పదని జిల్లా ఉప విద్యా శాఖాధికారి (పెద్దాపురం) ఎస్.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శనివారం రెండో విడత నాడు-నేడు పనులపై ఆయా పాఠశాలల హెచ్‌ఎంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పను లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు తక్షణమే అప్‌లోడ్ చేయాలన్నారు. హెచ్ ఎంలతో పెండింగ్ బిల్లులను ఆయన అప్‌లోడ్ చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓలు వి.రాజ బాబు, వై.అచ్చిరాజు, సీఆర్పీలు రాంజీ, మల్లేష్, గంగారావు, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు


గోకవరంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ఏలేశ్వరం: పట్టణంలో వాసవీకన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి శనివారం వైభవంగా జరిగింది. వైశాఖ శుద్ధ దశమిని పురస్కరించుకుని వాసవీ ప్లాటినం కపుల్స్, వాసవీ వనితా క్లబ్ సంయుక్త ఆధ్వ ర్యంలో అమ్మవారి జయంతిని నిర్వహించారు. స్థానిక పల్లపువీధిలోని అమ్మవారి ఆలయం వద్ద ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, 108 కన్నె పిల్లలతో కల శాభిషేకం, కుంకుమార్చన, సహస్ర పుష్పార్చన నిర్వ హించారు. అనంతరం అమ్మవారి ఆలయం నుంచి మార్కెట్ వీధి, హనుమాన్ జంక్షన్, బాలాజీ చౌక్, మెయిన్‌రోడ్ మీదుగా ప్రత్యేక వాహనంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. స్థానిక, పరిసర ప్రాం తాలకు చెందిన భక్తులు పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, పూజలతో ప్రత్యేక అలం కరణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గోకవరం: స్థానిక శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవీ ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుంచి మహిళలు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. విశేష సంఖ్యలో మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భజనలు చేసి కీర్తనలు ఆలపించారు.


అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న ఆర్యవైశ్యులు

కెనరా బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం


జగ్గంపేటలో కెనరా బ్యాంక్ నూతన శాఖను ప్రారంభిస్తున్న పారిశ్రామిక వేత్త భైరవకృష్ణ

జగ్గంపేట: స్థానిక కొత్త కొండబాబు కాంప్లెక్స్‌లో శనివారం కెనరా బ్యాంక్ నూతన శాఖను ప్రారం భించారు. కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ (విజ యవాడ) పి.రవివర్మ, అసిస్టెంట్ జనరల్ మేనజర్ ఆర్.గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గంపేట పరిసర గ్రామాల ప్రజల సౌకర్యార్థం నూతన బ్రాంచ్‌ను ప్రారంభించామన్నారు. కెనరా బ్యాం క్‌లో అన్నిరకాల సేవలు అందుబాటులో ఉం టాయని తెలిపారు. బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఆర్యవైశ్య సేవాసంఘం అధ్యక్షుడు కొత్త కొండబాబు, పారిశ్రామిక వేత్త కొత్త భైరవకృష్ణ, ఎస్వీఎస్ అప్పలరాజు, బొండా సుబ్బరాజు, బ్యాం క్ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్ పైపులైన్ల ఏర్పాటుపై అవగాహన


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఐఓసీఎల్ అధికారులు

జగ్గంపేట: మండలంలోని రాజపూడిలో ఐఓసీ ఎల్ పైపులైన్ వెళుతున్న ప్రాంతాల్లో తీసుకోవల సిన జాగ్రత్తలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. గోకవరం ఐఓసీఎల్ మేనజర్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ మేనేజర్ సీతారాం ఆధ్వర్యంలో ప్రజలకు పెట్రోల్ పైపులైన్ వెళ్లే ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. పారాదీప్ నుంచి హైదరాబాద్ వరకూ వేస్తున్న ఈ పైపులైన్ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసాల విష్ణు, అగ్నిమాపక అధికా రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో తాగునీటి ఎద్దడి


మల్లేపల్లి కొత్తూరులో నిరుపయోగంగా ఉన్న బోరు, వాటర్ ట్యాంక్

గండేపల్లి: మండలంలోని మల్లేపల్లిలో తాగునీటి ఎద్దడి నెలకొంది. ప్రస్తుత వేసవిలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికారులు ముంద స్తుగా చర్యలు చేపట్టకపోవడంతో గతకొన్ని రోజు లుగా తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు కిలోమీటర్ల మేర వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. స్థానిక కొత్తూరు రామాలయం సమీపంలోని మోటారు మరమ్మతు లకు గురికావడంతో తాగునీటి సమస్య ఎదురైంది. రోజులు గడుస్తున్నా సంబంధిత అధికార యం త్రాంగ పట్టించుకోకపోవడంతో మండుటెండలో దూర ప్రాంతాలకు వెళ్లి తాగునీటిని తెచ్చుకుంటు న్నామని మహిళలు చెబుతున్నారు. కనీసం వాడ కపు నీరు సైతం లేకపోవడంతో సమీపంలోని వ్యవసాయ బోర్లు, పాతూరులోని వాటర్ ట్యాం క్‌ను ఆశ్రయించాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకీ సేవ


ఎస్.అన్నవరంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న అర్చకులు


తంటికొండలో పందిరి రాట వేస్తున్న ఈఓ వెంకటలక్ష్మీకుమార్, అర్చకులు

తుని రూరల్: ఎస్.అన్నవరంలో కొలవైన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థా నంలో స్వామి,అమ్మవార్ల పల్లకీసేవ శనివారం వైభ వంగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్యపూజలు, కైంకర్యాలు నిర్వహించిన అర్చకులు సూర్యప్రభ వాహనంపై స్వామివారి ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ నిర్వహిం చారు. శ్రీవారికి సహస్ర దీపాలంకార సేవ, భక్తుల స్వహస్తాలతో హారతి సమర్పణ, శేష వాహన సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నేడు స్వామివారి కల్యాణం

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీకృష్ణ,గో పికా పూజ, సాయంత్రం ఆరు గంటలకు ఎదుర్కోలు ఉత్సవం, రాత్రి ఏడు గంటలకు శ్రీని వాస కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

తంటికొండ వెంకన్న కల్యాణోత్సవాలు ప్రారంభం

గోకవరం: మండలంలోని తంటికొండలో వేంచేసిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ ోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈఓ గండి వెంకటలక్ష్మీకుమార్ ఆధ్వ ర్యంలో పండితులు ఉదయం నుంచి స్వామి, అమ్మ వార్ల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను పెండ్లికుమారుడు, పెండ్లి కూతురుగా చేసి పందిరి రాట వేశారు. విశేష సం ఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి స్వామివా రిని దర్శించుకున్నారు. ఆదివారం రాత్రి ఏడు గంట లకు స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్టు ఈఓ తెలిపారు.


చిల్లంగి వేంకటేశ్వరస్వామి గ్రామోత్సవంలో మహిళల కోలాట ప్రదర్శన

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు

కిర్లంపూడి: చిల్లంగిలో ఏలేరు నది ఒడ్డున వేంచేసిన వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమా రుడు, పెండ్లి కుమార్తెలుగా అలంకరించారు. అనం తరం మహిళల కోలాట ప్రదర్శన నడుమ స్వామివారి గ్రామోత్సవం ఘనంగా నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా సీతారాముల ఊరేగింపు


ఆంజనేయ వాహనం మీద సీతారాములను ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని దివ్యకల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా తొలిరోజు శనివారం రాత్రి సత్యదే వుడు, అమ్మవారి వివాహానికి పెళ్లి పెద్దలుగా వ్యవ హరిస్తున్న సీతారాములను ఆంజనేయ వాహనం మీద అన్నవరం పురవీధుల్లో ఘనంగా ఊరేగిం చారు. రాత్రి 9 గంటల నుంచి 10.30 గంటల వరకూ ఊరేగింపు కొనసాగింది. ఆదివారం రాత్రి జరిగే సత్యదేవుని వివాహానికి అందరూ రావాలని సీతారాముల తరఫున అర్చకులు కోరారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

జోరుగా మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు


కోటనందూరు: మండల పరిధిలోని గ్రామాల్లో మట్టి, గ్రావెల్ మాఫియా రెచ్చిపోతోంది. కొందరు అక్రమా ర్కులు పట్టపగలే పలు గ్రామాల్లో అక్రమంగా వం దల ట్రాక్టర్లతో మట్టి, గ్రావెల్ తరలిస్తున్నారు. అధి కారుల కళ్లముందే ఇటుక బట్టీలు, లోతట్టు ప్రాం తాలు ఎత్తు చేయడానికి యథేచ్ఛగా గ్రావెల్, మట్టిని తరలించేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. రెవెన్యూ అధికారుల తీరుపట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనజీవనానికి ఇబ్బంది కలిగిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మట్టి మాఫియా ఆగడాలపై సంబంధిత కొరడా ఝుళిపించాలని స్థానికులు కోరుతున్నారు.

దేదీప్యమానం


సర్కులర్ మండపానికి విద్యుత్ సొగసులు


వనదుర్గ ఆలయానికి విద్యుత్ అలంకరణ

అన్నవరం: సత్యదేవుని దివ్యకల్యాణ మహోత్స వాల సందర్భంగా రత్నగిరిపై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ భక్తులను ఎంతగానో ఆక ట్టుకుంటోంది. కొండ దిగువన టోల్‌గేట్ వద్ద గల మహావైకుంఠ నారాయణ ద్వారం, ఘాట్ రోడ్డు, స్వామివారి ఆలయం, ఆలయ ప్రాంగణం, సత్రాలు, ఇతర భవనాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం సందర్భంగా ఆది వారం కల్యాణ వేదిక, ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించనున్నట్లు విద్యుత్ శాఖ డీఈ వి.స త్యనారాయణ తెలిపారు.


అలరిస్తున్న శివపార్వతుల విద్యుత్ కటౌట్